స్వామి, అమ్మవార్లకు కల్యాణోత్సవ సేవ

యాదగిరిగుట్ట, ఏప్రిల్1 : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామికి సోమవారం కల్యాణోత్సవ సేవ వైభవంగా సాగింది. ఉదయం ప్రధానాలయ వెలుపలి ప్రాకార మండపంలో సుదర్శన నారసింహహోమం జరిపిన అర్చకులు ఉత్సవమూర్తులను ద్విప మనోహరంగా అలంకరించి గజవాహనంపై వేంచేపు చేసి కల్యాణోత్సవసేవను జరిపారు. కల్యాణ మండపంలో స్వామి, అమ్మవార్లను వెంచేపు చేసి కల్యాణతంతు నిర్వహించారు. స్వామి వారి కల్యాణంలో భక్తులు పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. తెల్లవారు జామునే ఆలయాన్ని తెరిచిన అర్చకులు సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపారు. స్వయంభూ ప్రధానాలయంలో స్వామి, అమ్మవార్లకు నిజాభిషేకం జరిపారు. స్వామివారికి తులసీ సహస్రనామార్చన, అమ్మవారికి కుంకుమార్చన, ఆంజనేయస్వామికి సహస్రనామార్చన చేపట్టి భక్తులకు స్వామి, అమ్మవార్ల దర్శన భాగ్యం కల్పించారు. సాయంత్రం స్వామివారికి తిరువీధిసేవ, దర్బార్‌సేవ అత్యంత వైభవంగా చేపట్టారు. రాత్రి ప్రధానాలయ ముఖ మండపంలో ప్రతిష్ఠా మూర్తులకు తిరువారాధన, సహస్రనామార్చన జరిగాయి. పాతగుట్ట స్వామివారికి నిత్యారాధనలు వైభవంగా సాగాయి. అనుబంధ రామలింగేశ్వర స్వామి ప్రధానాలయంలో స్ఫటిక లింగేశ్వరుడికి రుద్రాభిషేకం చేశారు. సుమారు 10 వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని, స్వామివారి ఖజానాకు రూ. 41,93,233 ఆదాయం సమకూరిందని ఈఓ భాస్కర్‌రావు తెలిపారు.

స్ఫటికలింగేశ్వరుడికి రుద్రాభిషేకం చేస్తున్న శివాలయం ప్రధానార్చకుడు

ఉత్తర మాఢవీధుల్లో తాగునీటి ప్లాంట్లు

కొండపైన ఉత్తర మాఢవీధుల్లో జర్మన్ హంగర్ టెంట్ ప్రాంతంలో భక్తులకు మూడు తాగునీటి ప్లాంట్లను అందుబాటులోకి తీసుకొచ్చారు. దివీస్ కంపెనీ సహకారంతో ఇప్పటికే కొండపైన ఏర్పాటు చేసిన ప్లాంట్లలో మూడు వాటర్ ప్లాంట్లను ఉత్తర మాఢవీధుల్లో ఉంచారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలి

- బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మోదీరాందేవ్

భువనగిరి అర్బన్, ఏప్రిల్ 1 : విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పల్లగొర్ల మోదీరాందేవ్ డిమాండ్ చేశారు. భువనగిరి పట్టణంలో నిర్వహించిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు రూ.7200 కోట్లు ఉన్నాయని, వాటిని వెంటనే విడుదల చేయక పోతే రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి విద్యార్థులు తగిన బుద్ధి చెబుతారన్నారు. 100 రోజుల్లోనే ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నాయకులు ఆ తర్వాత ఈ విషయమై మాట్లాడడం లేదన్నారు. వెంటనే విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. సమావేశంలో ప్రజా సంఘాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు బట్టు రామచంద్రయ్య, నాయకులు రాసాల యాదయ్య, ఎన్.నాదం, మనోజ్, మురళి, యూనుస్, కిరణ్, మల్లేశ్, ఫణి పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మోదీరాందేవ్

బార్ అసోసియేషన్ కార్యవర్గ ప్రమాణ స్వీకారం

చౌటుప్పల్, ఏప్రిల్ 1 : చౌటుప్పల్ బార్ అసోసియేషన్ కార్యవర్గం సోమవారం అసోసియేషన్ సమావేశ మందిరంలో ప్రమాణ స్వీకారం చేసింది. చౌటుప్పల్ కోర్టు జడ్జి వైష్ణవి మహతి ముఖ్య అతిథిగా హాజరై ప్రమాణ స్వీకారం చేయించారు. అధ్యక్షుడిగా ఉడుగు శ్రీనివాస్‌గౌడ్, ఉపాధ్యక్షుడిగా తాడూరి పరమేశ్, ప్రధానకార్యదర్శిగా రాపోలు వేణు, సంయుక్త కార్యదర్శిగా జెల్ల రమేశ్, కోశాధికారిగా పడమటి మహిపాల్ రెడ్డి, స్పోర్ట్ కల్చర్ కార్యదర్శిగా మక్తాల నర్సింహ, గ్రంథాలయ కార్యదర్శిగా నర్రి స్వామి, మహిళాకార్యదర్శిగా ఎ.స్వాతి, కార్యవర్గ సభ్యులుగా జక్కర్తి శేఖర్, జంపాల శ్రీశైలం ప్రమాణస్వీకారం చేశారు. కార్యక్రమంలో న్యాయవాదులు ఎలమోని శ్రీనివాస్, బాల్యం వెంకటాచలం, వాకిటి నర్సింహారెడ్డి, పాల పరమేశ్, కానుగుల వెంకటయ్య పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న చౌటుప్పల్ కోర్టు జడ్జి

లైన్‌మెన్‌పై ఎస్ఈకి రైతుల ఫిర్యాదు

యాదగిరిగుట్ట, ఏప్రిల్1 : ఏబీ స్విచ్ మరమ్మతుల కోసం తమ నుంచి డబ్బులు వసూలు చేసిన గతంలో గుండ్లపల్లిలో పని చేసి ప్రస్తుతం మోత్కూరుకు బదిలీపై వెళ్లిన లైన్‌మెన్ గుణగంటి బాబుపై చర్యలు తీసుకోవాలని గుండ్లపల్లికి చెందిన రైతులు తాళ్ల ఉప్పల్‌రెడ్డి, యాదగిరి, మహేందర్‌రెడ్డితో పాటు 20 మంది ట్రాన్స్‌కో ఎస్ఈని కోరారు. వినతిపత్రాన్ని సోమవారం రిజిస్టర్ పోస్టు చేశారు. యాదగిరిపల్లిలోని ఎస్ఎస్-7 వ్యవసాయ ట్రాన్స్‌ఫార్మర్‌కు ఏబీ స్విచ్ మరమ్మతుల కోసం ఆరేండ్ల క్రితం లైన్‌మెన్ బాబు తమ వద్ద నుంచి రూ. 20 వేలు వసూలు చేసినట్లు వారు తెలిపారు. కానీ ఇప్పటి వరకు పనులు చేయలేదని, తమ డబ్బులు ఇవ్వమని అడిగితే దిక్కున్న చోట చెప్పుకోండంటూ చెబుతున్నాడని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రైతులను ఇబ్బందులకు గురిచేసిన లైన్‌మెన్‌పై చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో కోరారు.

పద్మశాలీ సంఘం పట్టణాధ్యక్షుడిగా ఆంజనేయులు

యాదగిరిగుట్ట, ఏప్రిల్1: పద్మశాలీ సంఘం యాదగిరిగుట్ట పట్టణాధ్యక్షుడిగా ఎన్నికైన కాటబత్తిని ఆంజనేయులు సోమవారం ప్రమాణం స్వీకారం చేశారు. పట్టణంలోని సంఘం అన్నదాన సత్రంలో సంఘం జిల్లా అధ్యక్షుడు చిక్క వెంకటేశ్వర్లు కొత్త కార్యవర్గానికి నియామకపత్రం అందించి, వారితో ప్రమాణ స్వీకారం చేయించారు. పట్టణ ప్రధాన కార్యదర్శిగా అంకం రాజేశ్, కోశాధికారిగా కోడూరి నర్సింహ, ఉపాధ్యక్షులుగా ఎర్రగుంట్ల చంద్రశేఖర్, మండల శ్రీనివాస్, గోర్ల జ్యోతి, కార్యవర్గ సభ్యులుగా మెరుగు మధుసూదన్, భీమనపల్లి లక్ష్మీనారాయణ, నామని బాలరాజు, మహేశ్వరం సత్తమ్మ, గుండు నరేందర్, సమ్మయ్య, భాస్కర్, మిరియాల కృష్ణ ప్రమాణ స్వీకారణం చేశారు.

ఆంజనేయులుకు నియామకపత్రం అందిస్తున్న సంఘం జిల్లా అధ్యక్షుడు చిక్క వెంకటేశ్వర్లు

ప్రేమించిన వ్యక్తి పెండ్లికి నిరాకరించాడని..

యువతి ఆత్మహత్యాయత్నం.. చికిత్స పొందుతూ మృతి

భువనగిరి అర్బన్, ఏప్రిల్ 1: ప్రేమించిన వ్యక్తి కుటుంబ సభ్యులు పెండ్లికి నిరాకరించడంతో మనస్తాపం చెందిన యువతి పురుగుల మందు తాగింది. గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందింది. పట్టణ సీఐ సురేశ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మోటకొండూర్ మండలం నాంచారిపేట పరిధిలోని మదిరే కదిరేనిగూడానికి చెందిన రాంపల్లి గోపాల్-పద్మ దంపతులు కూతురు పావని (24)తో కలిసి భువనగిరిలోని కుమ్మరివాడలో నివాసముంటున్నారు. వీరికి బంధువైన నార్కట్‌పల్లి మండలం గోపలాయపల్లి గ్రామానికి చెందిన మండల శ్రవణ్, పావని కొంత కాలంగా ప్రేమించుకుంటున్నారు. విషయం తెలుసుకున్న పావని కుటుంబ సభ్యులు ఇటీవల శ్రవణ్ ఇంటికి వెళ్లి పెండ్లి ప్రస్తావన తెచ్చారు. తమ కుటుంబ సభ్యులకు ఇష్టం లేదని చెబుతూ శ్రవణ్ పావనితో పెండ్లికి నిరాకరించాడు. దాంతో మనస్థాపానికి గురైన పావని మార్చి 29న పురుగుల మందు తాగింది. కుటుంబ సభ్యులు చికిత్స కోసం హైదరాబాద్‌లోని గాంధీ దవాఖానకు తరలించారు. పరిస్థితి విషమించడంతో సోమవారం మృతి చెందింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ సీఐ సురేశ్‌కుమార్ తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

చౌటుప్పల్, ఏప్రిల్ 1 : చౌటుప్పల్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు నిర్వహిస్తున్నందున మంగళవారం ఉదయం 6 నుంచి 10 గంటల వరకు సబ్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ట్రాన్స్‌కో ఏఈ రాజుల సతీశ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వరికోత యంత్రాలకు ఎక్కడైనా కరెంటు తీగలు తాకేటట్లు ఉంటే తమకు సమాచారం అందిస్తే అక్కడ కోత ముగిసేవరకు విద్యుత్ నిలిపివేస్తామని ఆయన పేర్కొన్నారు.

ఎన్నికల విధులపై అవగాహన కలిగి ఉండాలి

- కలెక్టర్ హనుమంతు కె. జెండగే

భువనగిరి కలెక్టరేట్, ఏప్రిల్ 1 : ఎన్నికల విధుల పట్ల, ఈవీఎంల పనితీరుపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కె.జెండగే ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు సూచించారు. భువనగిరి పట్టణంలోని వెన్నెల కాలేజీలో భువనగిరి, ఆలేరు అసెంబ్లీ నియోజక వర్గాలకు సంబంధించి సోమవారం వారికి పోలింగ్ విధానంపై జరిగే రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల నిర్వహణలో భాగంగా పోలింగ్ ప్రక్రియ నిర్వహించేందుకు 1,052 మంది ప్రిసైడింగ్ అధికారులు, 1,054 మంది అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులను నియమించారన్నారు. ఎన్నికల నిర్వహణలో పీఓ, ఏపీఓల పాత్ర కీలకమని.. హ్యాండ్‌బుక్‌లోని ప్రతి అంశాన్ని తెలుసుకొని ఉండాలని తెలిపారు. పోలింగ్‌కు ముందు మాక్ పోల్ నిర్వహించాలని, మాక్ పోల్ సమయంలో కనీసం 50 ఓట్లు వేయాలని, నిర్ణీత సమయానికి పోలింగ్ ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. పోలింగ్ స్టేషన్ ప్రాంతం, ఓటర్ల వివరాలు తెలిపే నోటీసు బోర్డులు, ఫారం -7లో పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితాను పోలింగ్ స్టేషన్ బయట ప్రదర్శించాలని, ఓటర్లకు అవసరమైన సహాయం అందించడానికి హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని తెలిపారు. ఫామ్ 17-సీలో పోలింగ్ వివరాలు తప్పులు లేకుండా నమోదు చేయాలని సూచించారు. చూపులేని దివ్యాంగ ఓటర్లు సహాయకుడితో ఓటు వేసేందుకు ఫామ్ 14-ఏ నిబంధనల ప్రకారం నడుచుకోవాలని తెలిపారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే వారికి ఎన్నికల సంఘం పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసే సౌకర్యం కల్పించిందని, దరఖాస్తు ఫారం-11డీ ద్వారా వివరాలు ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్, భువనగిరి రెవెన్యూ డివిజనల్ అధికారి అమరేందర్, జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణరెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి జగన్మోహన్ ప్రసాద్, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

పీఓ, ఏపీఓల శిక్షణలో మాట్లాడుతున్న కలెక్టర్ హనుమంతు కె.జెండగే

రైతులు దళారులను ఆశ్రయించి నష్టపోవద్దు

- జిల్లా సహకారశాఖ అధికారి ప్రవీణ్‌కుమార్

వలిగొండ, ఏప్రిల్1: రైతులు ఆరుగాల కష్టించి పండించిన ధాన్యాన్ని దళారులకు అమ్మి ఆర్థికంగా నష్టపోవద్దని జిల్లా సహకార శాఖ అధికారి ప్రవీణ్‌కుమార్ సూచించారు. సోమవారం మండలంలోని అర్రూరు పీఏసీఎస్ ఆధ్వర్యంలో గుర్నాథ్‌పల్లి, గంగాపురం, వెంకటాపురం, చిత్తాపురం, గోపరాజుపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో సహకారశాఖ అధికారులు శ్రీనివాస్, రంజిత్‌కుమార్‌రెడ్డి, ఏఈఓ ప్రసన్న, సీఈఓ కృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

- మోత్కూరు : స్థానిక వ్యవసాయ మార్కెట్‌లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా సహకార అధికారి ప్రవీణ్‌కుమార్ ప్రారంభించారు. మండలంలోని ముశిపట్లలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తాసీల్దార్ డి. రాంప్రసాద్, ఎంపీడీఓ మనోహర్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో సహకార శాఖ జిల్లా అసిస్టెంట్ రిజిస్ట్రార్ బి. శ్రీనివాస్, జేఏ రంజిత్‌కుమార్, మార్కెట్ కార్యదర్శి ఉమామహేశ్వర్, సంఘం సీఈఓ వరలక్ష్మి, ఏఓ స్వప్న పాల్గొన్నారు.
- బీబీనగర్ : మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో మార్కెటింగ్‌శాఖ డీపీఎం సునీల్‌రెడ్డి, ప్రత్యేకాధికారి ఉష, ఏపీఎం శ్రీనివాస్ పాల్గొన్నారు.
- గుండాల : మండల కేంద్రంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తాసీల్దార్ జల కుమారి సోమవారం ప్రారంభించారు.
- అడ్డగూడూరు : మండల కేంద్రంలో ఐకేపీ ఆధ్వర్యంలో, లక్ష్మీదేవికాల్వ, జానకీపురం, కంచనపల్లి, అజీంపేట, వెల్దేవి గ్రామాల్లో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం ఎంపీడీఓ శంకరయ్య, డీసీఓ పవీణ్‌కుమార్ ప్రారంభించారు. ఏపీఎం వెంకటేశ్వర్లు, సీఈఓ వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.
- ఆలేరురూరల్ : మండలంలోని కొల్లూరులో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం మండల వ్యవసాయ అధికారి దీప్తి ప్రారంభించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ సీఈఓ వెంకట్‌రెడ్డి, ఏఎంసీ సూపర్‌వైజర్ శ్రీనివాస్, ఏఈఓ శాలిని, శివకుమార్ పాల్గొన్నారు.
- ఆత్మకూరు(ఎం) : స్థానిక సబ్ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ఎంపీడీఓ ఎండీ నిరంజన్‌వలి, ఏపీఓ కిరణ్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఏఈఓ మనీషా, మార్కెట్ కమిటీ సూపర్‌వైజర్ శివకుమార్, కార్యదర్శి ఆనంద్‌కుమార్ పాల్గొన్నారు.
- రామన్నపేట : స్థానిక మార్కెట్ యార్డులో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తాసీల్దార్ లాల్ బహద్దూర్, ఎంపీడీఓ భూక్యా యాకూబ్‌నాయక్ ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో మార్కెట్ కార్యదర్శి ఎండీ. వహీద్, ఏపీఎం రాంప్రసాద్, ఏఓ సరస్వతి, పద్మజ పాల్గొన్నారు.

మోత్కూరు వ్యవసాయ మార్కెట్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న జిల్లా సహకార అధికారి ప్రవీణ్‌కుమార్

విజేతలకు బహుమతులు

చౌటుప్పల్ : మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లి ముస్కు మధుసూదన్‌రెడ్డి వ్యాయామ కళాశాలలో నిర్వహించిన చౌటుప్పల్ సీపీఎల్ క్రికెట్ పోటీల విజేతలకు సోమవారం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి బహుమతులు అందించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, ఎంపీపీ తాడూరి వెంకట్‌రెడ్డి, జడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ చెన్నగోని అంజయ్యగౌడ్ పాల్గొన్నారు.

సీపీఎల్ విజేతలకు బహుమతి అందిస్తున్న ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

చలివేంద్రం ప్రారంభం

సంస్థాన్ నారాయణపురం : మండల కేంద్రంలో ఉప్పల లింగస్వామి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సోమవారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ప్రారంభించారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ఏపూరి సతీశ్, నాయకులు ముద్దంగుల నర్సింహ, భిక్షపతి నాయక్ పాల్గొన్నారు.

తీరిన మురుగు సమస్య

ఆత్మకూరు(ఎం), ఏప్రిల్ 1: మండల కేంద్రంలోని 11వ వార్డులోని ఓ వీధిలో వారం రోజులుగా మురుగు నీరు నిల్వ ఉండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ విషయమై సోమవారం నమస్తే తెలంగాణ దినపత్రికలో 'నిలిచిన మురుగు నీరు' పేరుతో వార్త ప్రచురితమైంది. స్పందించిన ఎంపీడీఓ నిరంజన్‌వలి సమస్యను పరిష్కరించాలని పంచాయతీ కార్యదర్శి ఆనంద్‌కుమార్‌ను ఆదేశించారు. కార్యదర్శి స్వయంగా ఆ ప్రాంతాన్ని సందర్శించి గ్రామపంచాయతీ సిబ్బందితో మురుగు కాల్వలను శుభ్రం చేయించి, మురుగును తొలగింపజేశారు. దాంతో వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

మురుగునీటిని తొలగింపజేస్తున్న పంచాయతీ కార్యదర్శి ఆనంద్‌కుమార్

భువనగిరిలో మాతం ప్రదర్శన

భువనగిరి అర్బన్, ఏప్రిల్ 1: మహ్మద్ ప్రవక్త అల్లుడు హజ్రత్ మౌలాఅలీ షహాదత్(వర్ధంతి) సందర్భంగా భువనగిరి పట్టణంలో సోమవారం షియా ముస్లింలు మాతం ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో షియా ముస్లిం సంఘం పట్టణ అధ్యక్షుడు సయ్యద్ రజా హుస్సేన్, కార్యదర్శి సయ్యద్ కల్బే హుస్సేన్, నాయకులు మౌలానా శంశ్ అబ్బాస్ నఖ్వీ, సయ్యద్ తఖీ హుస్సేన్, హైదర్ అలీ, అస్గర్, లియాఖత్ అలి, సయ్యద్ అద్‌నాన్ రజా, బాసిత్ అలీ పాల్గొన్నారు.

మాతం ప్రదర్శన చేస్తున్న షియా ముస్లింలు

ధాన్యాన్ని ఏ గ్రేడ్‌గానే కొనుగోలు చేయాలని వినతి

భూదాన్‌పోచంపల్లి, ఏప్రిల్ 1 : మండల రైతులు పండించిన వరి ధాన్యాన్ని మొత్తం ఏ గ్రేడ్‌గానే కొనుగోలు చేయాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో సోమవారం ఆర్ఐ వెంకట్‌రెడ్డికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి మాట్లాడుతూ పోచంపల్లి మండలాన్ని మూసీ ఆయకట్టుగా గుర్తించిన ప్రభుత్వం ఇక్కడి ధాన్యం బీ గ్రేడ్‌గా కొనుగోలు చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. దాంతో రైతులు నష్టపోతున్నారన్నారు. పార్టీ పట్టణ కార్యదర్శి కోడె బాలనర్సింహ, నాయకులు కోట రామచంద్రారెడ్డి, ప్రసాదం విష్ణు, మంచాల మధు పాల్గొన్నారు.

ఆస్తి పన్నుపై 5 శాతం మినహాయింపు

- మున్సిపల్ కమిషనర్ వీరారెడ్డి

భూదాన్‌పోచంపల్లి, ఏప్రిల్ 1 : మున్సిపాలిటీ పరిధిలో ఆస్తిపన్ను ముందస్తుగా చెల్లించే వారికి ఐదు శాతం మినహాయింపు ఉంటుందని మున్సిపల్ కమిషనర్ వీరారెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పట్టణంలోని గృహ, వ్యాపార, వాణిజ్య యజమానులు ఈ సంవత్సరపు (2024-25) ఆస్తిపన్నును ఈ నెల 30 లోపు చెల్లించిన వారికి ఐదు శాతం మినహాయింపు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యాలయంలో ఏర్పాటు చేసిన కౌంటర్లలో పన్ను చెల్లించి రసీదు పొందాలని సూచించారు.

ముగిసిన పదో తరగతి ఒకేషనల్ పరీక్షలు

భువనగిరి అర్బన్, ఏప్రిల్ 1: పదో తరగతి ఒకేషనల్ థియరీ పరీక్షలు సోమవారం ముగిసినట్లు డీఈఓ కె. నారాయణరెడ్డి తెలిపారు. పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా రెగ్యూలర్ 928 విద్యార్థులకు గానూ 919 మంది హాజరుకాగా 9 మంది గైర్హాజరైనట్లు పేర్కొన్నారు.

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా పాపారావు

భువనగిరిక కలెక్టరేట్, ఏప్రిల్ 1 : జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిగా వై. పాపారావు సోమవారం తన కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సిబ్బంది సమయపాలన పాటించాలని, ప్రభుత్వ పథకాలకు అందేలా చూడాలని సూచించారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని పీహెచ్‌సీలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు.

బాధ్యతలు చేపడుతున్న పాపారావు

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

భువనగిరి కలెక్టరేట్, ఏప్రిల్ 1 : ప్రత్యర్థుల దాడిలో గాయపడి చికిత్స పొందుతున్న మండలంలోని వడపర్తి గ్రామానికి చెందిన పద్మారెడ్డి సోమవారం మృతి చెందాడు. పద్మారెడ్డిపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలంటూ మృతుడి బంధువులు ఆందోళన చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వడపర్తి గ్రామానికి చెందిన ఎలిమినేటి పద్మారెడ్డి, సంతోష్‌రెడ్డిపై అదే గ్రామానికి చెందిన మేడబోయిన సత్తయ్య, అతడి భార్య వీరమణి, కుమారుడు బాలమల్లేశ్, గోపీకృష్ణ దాడి చేశారు. దాంతో పద్మారెడ్డికి తీవ్రగాయాలు కాగా చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని ప్రైవేటు దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసిన రూరల్ ఎస్ఐ సంతోష్‌కుమార్ దాడికి పాల్పడిన వారిని రిమాండ్‌కు తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పద్మారెడ్డి పరిస్థితి విషమించడంతో ఆదివారం రాత్రి మృతి చెందాడు. మృతుడి కుటుంబ సభ్యులు సోమవారం వడపర్తి గ్రామంలోని మేడబోయిన సత్తయ్య ఇంటి వద్ద పద్మారెడ్డి మృతదేహాన్ని ఉంచి ఆందోళన చేపట్టారు. రూరల్ ఎస్ఐ వారితో మాట్లాడి శాంతింపజేశారు.

ఆయుర్వేద వైద్య శిబిరం

ఆత్మకూరు(ఎం), ఏప్రిల్1 : మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం నవేదహెర్బల్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 200 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందించారు. కార్యక్రమంలో వైద్యులు సాయిప్రియ, మధు పాల్గొన్నారు.

మొక్కల రక్షణకు చర్యలు తీసుకోవాలి : ఏపీఓ

ఆలేరురూరల్, ఏప్రిల్ 1 : మొక్కల రక్షణకు చర్యలు తీసుకోవాలని ఉపాధిహామీ ఏపీఓ వెంకటకిషన్ సూచించారు. సోమవారం మండలంలోని కొలనుపాక గ్రామంలో ఏర్పాటు చేసిన నర్సరీని పరిశీలించారు. వేసవిలో మొక్కలు వాడిపోకుండా ప్రతి రోజూ నీటిని అందించాలన్నారు. ఆయన వెంట ఫీల్డ్ అసిస్టెంట్ కుసుమ, వన సేవకులు ఉన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

ఎండిన పంటలకు నష్టపరిహారం చెల్లించాలి

- నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

రామన్నపేట, ఏప్రిల్ 1 : సాగునీరందక వరి పంటచేలు ఎండిపోయి నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఎకరాకు రూ.25 వేల పరిహారం ఇవ్వాలని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీల మేరకు రైతులకు రూ.2లక్షల రుణమాఫీ, రైతులందరికీ రైతుబంధు ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకిచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైందన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ నెల 3న భువనగిరిలో నిర్వహించే పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశానికి మాజీ మంత్రి హరీశ్‌రావు హాజరు కానున్నట్లు చెప్పారు. పార్టీ శ్రేణులు అత్యధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. సమావేశంలో మాజీ ఎంపీపీ కన్నెబోయిన జ్యోతీబలరాం, బీఆర్ఎస్ మండల కార్యదర్శి పోచబోయిన మల్లేషం, ఎంపీటీసీ గొరిగే నర్సింహ, నాయకులు కమ్మంపాటి శ్రీనివాస్, సాల్వేర్ అశోక్, బండ శ్రీనివాస్‌రెడ్డి, కూనురు ముత్తయ్య, పున్న వెంకటేశం పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళిని పాటించాలి

- అదనపు కలెక్టర్ బెన్‌షాలోమ్

సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ బెన్‌షాలోమ్

భువనగిరి కలెక్టరేట్, ఏప్రిల్1: లోక్‌సభ సాధారణ ఎన్నికల నేపథ్యంలో ప్రింటింగ్ ప్రెస్ నిర్వాహకులు ఎన్నికల సం